

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఉమ్మడి వరంగల్**

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 22 | అక్టోబర్ | 2025 | పేజీలు : 16




## పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు

# చిరస్మరణీయం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల మిగతా 2లో..

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**పోలీస్ అమరవీరులకు ఘన నివాళి**

**పోలీస్ ఉద్యోగం ప్రజల పట్ల సేవ, అంకితభావంతో కూడుకున్నది**

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్**



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 21 (మేజర్ న్యూస్): దేశ రక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. నాడు విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసి అమరులైన పోలీసులకు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి అమరవీరుల కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మిగతా 4లో..

## ఎస్పీ సమక్షంలో నలుగురు మావోయిస్టులు లొంగుబాటు




3లో..



## సంబురంగా వెలుగుల పండుగ దీపావళి

భక్తి శ్రద్ధలతో ధనలక్ష్మీ పూజలు



5 లో

## ప్రశాంతి హెచ్‌పి పెట్రోల్ బంకులో తనిఖీలు


**సూర్య నేటి దిన పత్రిక వరుస కథనాలతో స్పందించిన అధికారులు**



2 లో

## నాగేంద్రుడిని తాకిన సూర్య కిరణాలు

**ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో అద్భుత దృశ్యం**



# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం




మొదటి పేజీ తరువాయి..

పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి





యం డి వరుణ్ రెడ్డి, ఎన్సిసి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవ కోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరులు చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే ఉంటారని పేర్కొన్నారు. వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే ఉంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై



ఉందని తెలిపారు. వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.













## గ్రూప్-1 ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ టౌన్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో హనుమకొండ జిల్లాకు గర్వకారణంగా నిలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రూప్-1లో ప్రతిభను చాటిన బండారి అన్వేష్ (డి.ఎస్.పి), సంఘాల జశ్వంత్ రాజ్ (డి.ఎస్.పి), పోతరాజు పవన్ (మునిసిపల్ కమిషనర్) లను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు చెందిన మేధావులు అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయం సాధించడం గర్వకారణం.ఇది యువతకి స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్ లో యువతి యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షలలో నియోజకవర్గం నుంచి విజయం సాధించాలని అభిలాషించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువతకు అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందుకోవడం మరింత గౌరవమైన విషయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద ప్రజలకు న్యాయం అందేలా,సమాజ అభివృద్ధికి పాటు పడాలని ఆకాంక్షించారు.

## నాగేంద్రుడిని తాకిన సూర్య కిరణాలు

### ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో అద్భుత దృశ్యం



గీసుగొండ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఊకల్ హవేలీలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో అద్భుత దృశ్యం చోటుచేసుకొన్నట్లు ఆలయ అర్చకులు డా.సముద్రాల సుదర్శనాచార్యులు,శ్రీహర్షలు తెలిపారు.కార్తీక మాసం అమావాస్య సందర్భంగా ఆలయంలో స్వామి మూల విరాట్ (స్వయంభూగా వెలిసిన పుట్టకు)ఉదయం 6.22 సమయంలో సూర్య కిరణాలు పుట్టకు తాకినట్లు తెలిపారు.సూర్య కిరణాలు మూలవిరాట్ ను తాకడంతో భక్తులు తన్మయత్వం పొందారని అన్నారు.కార్తీక మాసం అమావాస్య సందర్భంగా మంగళవారం దివ్యాభిషేకము,పూర్ణరాసాభిషేకం,ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,పూజలు చేసినట్లు తెలిపారు.ఆలయ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వరరావు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకులో తనిఖీలు

### నేటి దిన పత్రిక సూర్య వరుస కథనాలతో స్పందించిన అధికారులు

మల్హార్, అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో మంగళవారం జిల్లా డిసిఎస్ఓ ఆదేశాల మేరకు లీగల్ మెట్రాలజీ, హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇటివల పెట్రోల్ బంకు లో ఓ వినియోగదారుడు తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కొట్టించేందుకు తాడిచెర్ల ప్రశాంతి హెచ్ పి బంకులోకి వెళ్లగా సిబ్బంది ట్యాపరింగ్ చేస్తూ దొరికిపోవడంతో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయం పై నేటి దిన పత్రిక సూర్య లో వరుస కథనాలు ప్రచురితం అయిన విషయం తెలిసిందే. కాగా స్పందించిన బంకులో పెట్రోల్ నాణ్యత, తూనికలు, ఉచిత సౌకర్యాలైన గాలిపంపు, మంచినీరు, టాయిలెట్స్ తదితర వాటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. పూర్తి నివేదికను డిసిఎస్ఓకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా వినియోగదారులకు కనీస సౌకర్యాలు అందజేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బంకు పై తనిఖీలు చేయడం పట్ల వినియోగదారులు. హర్షం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎస్పీ సమక్షంలో నలుగురు మావోయిస్టులు లొంగుబాటు

**మావోయిస్టులు లొంగిపోయి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి**

**ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్. పి, ఐ పి ఎస్**



ములుగు క్రైమ్, అక్టోబర్ 21: (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా పోలీసులు చేపట్టిన 'పోరుకన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి' అవగాహన కార్యక్రమాల ఫలితంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ అందిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలనే ఉద్దేశంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అజ్ఞాత సాయుధ దళ సభ్యులు ఈరోజు ములుగు జిల్లా ఎస్పీ సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరికి 25వేల చొప్పున పునరావాస నిమిత్తం నగదు రివార్డును ములుగు జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు లొంగిపోయిన వారి వివరాలు మాధవి కోసి, గ్రామం కోమటిపల్లి, బీజాపూర్ జిల్లా చతిస్గడ్ రాష్ట్రం. మాధవి ఎడుమే,కోమటిపల్లి విలేజ్,బీజాపూర్ జిల్లా చతిస్గడ్ స్టేట్. మూచకి దేవా జెల్లా గ్రామం, ములుగు జిల్లా,తెలంగాణ. మడకం బండి జొన్నగూడ గ్రామం బీజాపూర్ జిల్లా, చతిస్గడ్ రాష్ట్రం ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు ములుగు జిల్లాలో మొత్తం 84 మంది నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాలో ఉన్న సభ్యులు స్వచ్ఛందంగా ములుగు పోలీసుల సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు,వీరందరికీ ప్రభుత్వ తగిన సదుపాయాలు ఆర్థిక సహాయం అందజేయబడిందని ఎస్పీ అన్నారు. మావోస్తులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతుల్లో మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతుందని వారికి పునరావసం పథకం ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు.





## భూపాలపల్లి మునిసిపాలిటీకి రూ. 50 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు

**నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

భూపాలపల్లి,ప్రతినిధి అక్టోబర్ 21.మేజర్ న్యూస్: భూపాలపల్లి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేసిన మంగళవారం భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లిని ఒక ఆధునిక మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు అని ఈ నిధులతో రోడ్లు, కాలువలు, తాగునీటి సౌకర్యాలు, పట్టణ సౌందర్య వృద్ధికి, జయశంకర్ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, హనుమాన్ జంక్షన్ వెడల్పు,పలు అభివృద్ధి పనులు మరియు అమృత్సర్ స్కీం కింద 23 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవనానికి ఐదు కోట్ల రూపాయలు, గిరిజన భవనానికి కోటి రూపాయలు వెచ్చించామని తెలిపారు.ఈ నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, పి.సి.సి సభ్యులు చల్లూరి మధు,సుంకరి రాం చంద్రయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పలా. రాజేందర్,అప్పం. కిషన్, తోట రంజిత్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**స్మ ృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎస్పీ**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 21,మేజర్ న్యూస్ (సూర్య):ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సిఆర్పిఎఫ్ - ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన ఆర్మీ పై దొంగ దాడి చేసి 10 మందిని జవాన్ లను హతమార్చిందని, ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నమన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో గతంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ అనేక మంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. జమ్ముకాశ్మీర్ లాంటి





రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం ఈ రోజు స్వేచ్ఛగా ఉండగలు గుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో 191-మంది జవాన్లు వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు5గురు ఉన్నారన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణ త్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు.





పోలీస్ అమరుల కుటుంబాలను ఉద్యేశించి మాట్లాడుతూ వారి కుటుంబాల



సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ.. పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణకిషోర్, గండ్రతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు ఎస్.ఐ అధికారులు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

# ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం గా దిక్సూచి

**హెల్త్ కార్డు లో ఉన్న అన్ని పరీక్షలు చేయాలి**

**పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ కావాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**







రఘునాథపల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: ఉన్నతమైన విద్యతో పాటు పోషకాహార విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు . మంగళవారం రఘునాథ్ పల్లి మండలంలో ని కేజీబీవీ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా సందర్శించారుముందుగా స్టాఫ్ రిజిస్టర్ ని కలెక్టర్ పరిశీలించి అటెండ్ అయిన టీచర్ల గురించి, సెలవు పెట్టిన వారి గురించి వివరాలను స్పెషల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు అనంతరం కిచెన్ లోకి వెళ్లి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు.తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణం లో ఉండాలని సూచించారు.మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు .దిక్సూచి కార్యక్రమంలో లో భాగంగా రెసిడెన్షియల్ విద్యార్థులకు ఇచ్చిన హెల్త్ కార్డులో నమోదు చేసిన పరీక్షలకు అనుగుణంగా జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారుఇప్పటి వరకు ఎంతమంది విద్యార్థులకు పరీక్షలు జరిగాయని అడిగి వాటికి సంబంధించిన రిపోర్ట్ లను కలెక్టర్ పరిశీలించారు.స్థానిక ఆసుపత్రి లో మెడికల్ అధికారులు అందుబాటులో ఉంటున్నారా, విద్యార్థులకు కావలసిన టాబ్లెట్లను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసు కున్నారు. పదవ తరగతి క్లాస్ లోకి వెళ్లి విద్యార్థుల తో పలు అంశాల మీద కలెక్టర్ మాట్లాడారు. ఇప్పటి వరకు జరిగిన సిలబస్ గురించి, వివిధ టెస్ట్ ల్లో వచ్చిన మార్కు లను, ఏ విద్యార్థి ఏ సబ్జెక్ట్ లో వీక్ గా ఉన్నారు మొదలగు అంశాల మీద కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మీరు బాగా చదివి పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మన జిల్లా కు మంచి పేరు వస్తుందని తెలిపారు. ఇందుకు తగ్గట్టు గా మీరు ఒక లక్ష్యం పెట్టుకొని కష్టపడాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఫణి కిషోర్, హేమలత తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్**

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే**



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూప కల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్ – 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్బంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ – 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా కోరారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

మొదటి పేజీ తరువాయి..



సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ మనం పోలీస్ ఫ్లాగ్ డే ను పాటిస్తున్నాము. మన దేశశాంతి భద్రత కోసం ప్రజల రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన పోలీస్ అమర వీరులను స్మరించుకునే రోజు. 1959 అక్టోబర్ 21 రోజు లడాకులోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా దళాల దాడిలో పదిమంది ధైర్యవంతులైన భారతీయ పోలీసులు సరిహద్దులను కాపాడుతూ వీరమరణం పొందారు. ఆ ఘటన స్మారకార్థంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే ని నిర్వహిస్తాము. మనం తలవంచి ఆ వీరుల త్యాగానికి నివాళులు అర్పిస్తున్నాము. వారి పేర్లు స్మారక స్థూపాలపై చెక్కబడి ఉంచవచ్చు కానీ వారి ఆత్మ, వారి ధైర్యం వారి సేవ మనందరిలో సజీవంగా ఉన్నాయని అన్నారు. పోలీస్ అనేది ఉద్యోగం కాదు అది ఒక బాధ్యత, త్యాగం.. ప్రజాసేవ పట్ల అంకితభావం. ప్రతి పోలీస్ అధికారి విధులకు బయలుదేరినప్పుడు భద్రత కోసం కృషి చేయడానికి తమ ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రజల భద్రత కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉంటాడు. ఇదే మన వృత్తి యొక్క మహత్యం. ములుగు జిల్లా సవాళ్లతో కూడిన అడవి ప్రాంతాలు మావోయిస్టు ప్రభావిత మండలాలు, దూర గ్రామాలు ఉన్నప్పటికీ ప్రజలతో మన సిబ్బంది ధైర్యంగా నిబద్ధతతో విధులను నిర్వహిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ, వరదల అత్యవసర పరిస్థితులలో ప్రజలకు సహాయం చేయడంలో ములుగు పోలీసులు నిరంతరం ముందంజలో ఉన్నారు. మంగళవారం మనం పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద నిలబడి త్యాగాన్ని స్మరించి వారి పరంపరను కాపాడటానికి మనం అందరం ప్రతిజ్ఞ చేద్దాం అని పిలుపునిచ్చారు. మన బాధ్యతలను నిజాయితీ క్రమశిక్షణ కరుణ నైతిక భావంతో నిర్వర్తిద్దాం. ఎందుకంటే మన అమరులు విలువల కోసం తమ ప్రాణాలను అర్పించారు. పోలీస్ అమరుల కుటుంబాలకు మనస్ఫూర్తిగా మన గౌరవం, సానుభూతి అమరుల త్యాగాలకు నిజమైన నివాళి. పోలీస్ విభాగం ఎల్లప్పుడూ మీతో తోడుగా ఉంటుందని తెలిపారు. ఈరోజు మన బలం ఐక్యతలో ఉన్నది మన శక్తి నిజాయితీలో ఉన్నదని మన ధ్యేయం ప్రజాసేవలో ఉన్నదని గుర్తు చేస్తున్నది మన అమరుల త్యాగం మనకు స్ఫూర్తిగా నిలుస్తూ ప్రజల భద్రత కోసం అదే ధైర్యం అదే అంకితభావంతో సేవ చేయడానికి మన ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. జైహింద్ అంటూ ఎస్పీ తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం ములుగు డిఎస్పి రవీందర్ 2024 సంవత్సరం నుండి 2025 వరకు దేశవ్యాప్తంగా ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల వివరాలను తెలియజేస్తూ వారికి స్మరిస్తూ నివాళి అర్పించారు. తదనంతరం జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్చంతో నివాళులు అర్పించారు. అదే విధంగా అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ యంత్రాంగం, అందరూ పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరపున బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, సిఐలు శ్రీనివాస్ దయాకర్ సురేష్ రమేష్, ఆర్ఐలు స్వామి సంతోష్ తిరుపతి వెంకటనారాయణ, ఎస్సైలు ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం



**వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె**

**జిల్లా కేంద్రంలో ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం**

**రక్తదాన శిబిరం ఏర్పాటు**



భూపాలపల్లి ,సూర్య ప్రతినిధి అక్టోబర్ 21 మేజర్ న్యూస్:పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమనివారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె లు అన్నారు. పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్మృతి పరేడ్, రక్తదానం, శిబిరం అమరుల త్యాగానికి గౌరవనివాళిపోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే, ఐపీఎస్ నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా సాగింది.దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ చదివి వినిపించారు. అనంతరం స్మృతి పరేడ్ కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎస్పీ కిరణ్ ఖరే,లు మాట్లాడుతూదేశానికి సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకునే రోజు ఇదని. వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిదని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబాలతో పాటు నిలుస్తుందని అన్నారు.పోలీసు అమరవీరులు దేశానికి చేసిన సేవ అనితర సాధ్యని వారి త్యాగం వల్లనే సమాజం శాంతియుతంగా కొనసాగుతోందని ప్రతి రోజు వారి సేవలను స్మరించుకుంటూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొనగా. వారికి ఎస్పీ ధైర్యం చెప్పి సత్కరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే, ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ స్వయంగా రక్తదానం చేశారు ద్వారా ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐలు,ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపిఒ సిబ్బంది, పోలీస్ సంఘం అధికార ప్రతినిధి యాదిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో పాల్గొనండి

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే**


**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్: తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని,ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అండిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టిందని ఆ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు ,సూచనలను అందించాల్సిందిగా కోరారు.

## సంబురంగా వెలుగుల పండుగ దీపావళి

**భక్తి శ్రద్ధలతో ధనలక్ష్మీ పూజలు**



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్, వెలుగుల పండుగ దీపావళి ఉమ్మడి జిల్లా ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లు, వ్యాపార సముదాయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం వ్యాపార సంస్థల్లో ధనలక్ష్మీ, పూజలు చేశారు. వ్రతాలతో పాటు నోములు నోచుకున్నారు. సాయంత్రం ఇళ్లు, ఇళ్ల ముంగిళ్లలో దీపాలు వెలగించారు. దీంతో ఊరూవాడ దీపకాంతులతో వెలిగిపోయాయి. కొన్ని ప్రాంతాలలో మహిళలు తమ ఇళ్ల లో బొమ్మల కొలువు ఏర్పాటు చేసి ఇరుగుపొరుగును అహ్వానించి మురిసిపోయారు.ప్రత్యేక స్థలాలలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల్లో కొనుగోళ్లు జోరుగా సాగాయి. చిన్న , పెద్ద తేడా లేకుండా మతాబులు, చిచ్చుబుడ్లు, క్రాకర్స్ కాల్చుతూ వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు.

**టీజీ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో**

## అందరూ పాల్గొనాలి

**యువత తమ అభిప్రాయాలను పంచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 21 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ముఖ్యంగా ఇందులో యువత భాగస్వామ్యం కావాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్ సైట్ ను సందర్శించి తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పిఎండిడివైకే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్: వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచి స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తూ గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడానికి రూపొందించిన సమగ్ర వ్యవసాయ కార్యక్రమమైన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక అయిన 100 జిల్లాలో జనగామ ఒకటి. ఈ నేపథ్యంలో పిఎండిడివైకే కార్యక్రమ అమలుకై వివిధ శాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యాచరణ పైన మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నమూనా ప్రకారం శాఖల వారీగా వివిధ పథకాల వారీగా ఏ ఏ అంశాలలో కార్యాచరణ రూపొందించవచ్చో తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం వివిధ శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలో క్షేత్ర స్థాయి లో పరిశీలించి కార్యాచరణను త్వరగా రూపొందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలే కాకుండా ఎన్జీవోల ద్వారా, పబ్లిక్, ప్రయివేట్, పార్ట్నర్షిప్ ద్వారా అమలు అయ్యే కార్యక్రమాలను కూడా సూచించ వచ్చాన్నారు. సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, సిపిఓ, డిసిఓ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏవో కలెక్టరేట్, తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో భోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



వర్ధన్నపేట అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్న పేట కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ మామునూరు శ్రీధర్ తెలిపారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాల కుక్కు కం హెల్పర్ -03 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత 7 వ తరగతి చదివి ఉండాలని, మహిళలు 18 నుంచి 45 వయస్సు కలవారై ఉండాలన్నారు . అక్టోబర్ 25వ తేది వరకు దరఖాస్తులను వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాలలో, ఇల్లంద, స్పెషల్ ఆఫీసర్ కరుణశ్రీ అందించాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్లో 9618513384 సంప్రదించాలన్నారు.

# కోడిపందాల స్థావరాలపై దాడి

### 26 ద్విచక్ర వాహనాలు, పుంజులు, నగదు స్వాధీనం

వెంకటాపురం, నూగూరు అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం అటవీ ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం సాయంత్రం కోడిపందాల స్థావరాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. పోలీసులు రాకను పసిగట్టిన పందెం రాయుళ్లు ద్విచక్ర వాహనాలను వదిలివేసి అడవుల్లోకి





పరారయ్యారు. ఈ దాడుల్లో 26 ద్విచక్ర వాహనాలు, మూడు కోడిపుంజులు, ఎనిమిది కోడి కత్తులు, రూ.4 వేలనగదును స్వాధీనం చేసుకొని, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలు, వస్తువులను వెంకటాపురం పోలీస్ స్టేషన్కు . తరలించడం జరిగింది వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతిరావు మీడియాకు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## గీసుగొండలో ఘనంగా దీపావళి సంబరాలు



గీసుగొండ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)మంగళవారం గీసుగొండ మండలంలో దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి .వాడ వాడల్లో బాంబుల మోతలు మోగుతున్నాయి. సాయంత్ర వేళ దేవుళ్లకు దీపారాధనలు చేశారు.అమావాస్య సాయంత్రం 4 గంటలలోపే ఉండటంతో కొందరు అమావాస్య లోపే నోముకున్నారు. రాత్రి వేళ చిచ్చు బుడ్డులు,తారాజువ్వలు, పటాసులు,థౌజండ్ వాలాస్ వంటి అనేక రకాల బాంబులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.ఇలా ఎంతో సరదాగా దీపావళి వేడుక జరుపుకుంటూ తమ జీవితాల్లో వెలుగు నింపాలని ప్రజలు కోరుకున్నారు.పలు చోట్ల పెద్ద సంఖ్యలో క్రాకర్స్ పేలుస్తూ యువతి,యువకులు తెగ ఎంజాయ్ చేశారు.ఇదే సమయంలో పెద్దలు దగ్గర ఉండి పిల్లల చేత టపాసులు కాలిపిస్తూ..సంతోషంగా గడుపుతున్నారు.

## ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రటరీగా ఉడుత గణేష్



స్టేషన్ ఘనపూర్ అక్టోబర్21,మేజర్ న్యూస్(సూర్య): ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా స్టేషన్ ఘనపూర్ మండలంలోని తానేదార్ పల్లి గ్రామానికి చెందిన ఉడుత గణేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం గణేష్ మాట్లాడుతూ మానవహక్కులకై పోరాడి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి పౌరుడు తమ హక్కులు తెలుసుకొని స్వేచ్ఛగా బ్రతడానికి తన వంతుగా అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు.తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మెరుగు రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బక్కి వంశీ కు ధన్యవాదాలు తెలియజేశారు.



## మంకిడి పవన్ కుటుంబానికి 65.000 వేలు ఆర్థిక సాయం

తాడ్వాయి అక్టోబర్ 21మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన మంకిడి పవన్ ఇటివలే చెరువులో పడి మృతి చెందారు. ఆయన స్నేహితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం బట్టుపల్లి( లక్ష్మీపురం) గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్వర్లు పవన్ కుటుంబానికి,50.000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా, ఎస్ వి ఎస్, కమిటీ సభ్యులు 15000 వేల రూపాయలు, అందించారు.పవన్ స్నేహితులు ఆయన చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భగత్,గడదాసు ఉమ, రాజు. బీరెల్లి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో రక్తదానం

వెంకటాపురం, నూగూరు అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్: అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అతిథి గృహం ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ శాఖ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, చేయూత సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు సీఆర్పీఎఫ్ 39వ





బెటాలియన్ డీఎస్పీ వెంకటకృష్ణ ప్రారంభించారు. రక్తదానంలో యువకులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. రక్తదానం మానవతా సేవలో ఒక గొప్ప కర్తవ్యం అని, గ్రామీణ ప్రాంతాల్లో రక్తదానం ప్రాధాన్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. రక్తదానం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి



అర్పించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ నరేష్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, సీఆర్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు, చేయూత సేవా సంస్థ సభ్యులు చిడెం రవికుమార్, చిడెం అయ్యప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు

రాయపర్తి,అక్టోబర్ 21(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంతో పాటు మండలంలోని మైలారం, పెరికేడ్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం డీపీఎం అనిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐబి ఏపీఎం రాజు,ఏపీఎం కె. రవీందర్, సీసీ స్వామి, సమ్మయ్య,రాము,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఆపేక్షించేది లేదు

### మండల కార్యదర్శి గుండెబోయిన రాజు

జఫర్ గడ్, అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని మండల కార్యదర్శి గుండెబోయిన రాజు హెచ్చరించారు. మంగళవారం మండలం లోని కునూరు గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి శాగ యాదగిరి అధ్యక్ష తన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీ నిబంధనలకు లోబడి ప్రతి పార్టీ సభ్యుడు పనిచేయాలని పార్టీ క్రమశిక్షణకు ఉల్లంఘించిన వారిని ఉపేక్షించలేదని పార్టీకి సంఖ్య ముఖ్యం కాదని ఒక్కరు ఉన్న నిజాయితీగా ఉండాలని నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్మిక పక్షపాతిగా వ్యవహరిం చాలని కునూర్ గ్రామంలో సకినాల కొమురెల్లి పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సిపిఎం పార్టీ నుండి అతనిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు రాయపురం బిక్షపతి బైక్ అని రాజు బైక్ అని కుమారస్వామి అనుమల కనకయ్య షేక్ మునివర్ సతీష్ ఇల్లందుల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సేవలు మరువలేనివి

### కడారి విక్రమ్



కాటారం, అక్టోబర్ 22, మేజర్ సూర్య న్యూస్: పోలీస్ అమరవీరుల సేవలు మరువలేనివని యువజన కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా కడారి విక్రమ్ మాట్లాడుతూ ఈ దేశానికి పోలీసులు సేవలు మరవలేనివని, దేశ, రాష్ట్ర రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతోమంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను విడిచారని తెలిపారు. ఈ రక్త దానం ద్వారా పోలీస్ అమరవీరులకు రుణం తీర్చుకునే బావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మంత్రి ప్రవీణ్, దుర్గం రంజిత్, ఎండి అజహార్, చరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి సంబురాలు



వర్ధన్నపేట అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మండలంలో సోమవారం ప్రజలు ఘనంగా దీపావళి సంబరాలను జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో కేదారిశ్వరుడికి పూజలు నిర్వహించి చికటి తొలగించి తమ జీవితాలలో వెలుగులు నింపలాని వేడుకున్నారు. చికటిపై వెలుగు విజయం సాధించినట్లు, చెడుపై మంచి సాధించినదానికి గుర్తుగా మండల ప్రజలు పటాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. వర్ధన్నపేట మండల వ్యాప్తంగా అంతా బంబుల మోత, తారజివ్వలతో వెలుగులతో విరజిలింది.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు



వర్ధన్నపేట అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అతని కుమారుడిపై సోషల్ మీడియా, పత్రికలలో అసత్యా అరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు తుమ్మల కుమారస్వామి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొన్ని వాట్సాఫ్ గ్రూప్లలో, ఒక పత్రికలో ఎమ్మెల్యే పేరు చేప్పుకోని ఎమ్మెల్యే కుమారుడు అవినీతికి పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేని అసత్యా అరోపణలు కొందరు వ్యక్తులు ప్రచారం చేస్తున్నారని కబర్దర్ అని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే చూస్తు ఉరుకోమని తగిన బుద్ధి చెప్పాల్సివస్తాదని అన్నారు.

# గోదావరిలో గల్లంతైన షేక్ బాషా మృతదేహం లభ్యం

వెంకటాపురం లో నూగూరు, అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన షేక్ బాషా (35) గోదావరిలో మునిగిపోయి మృతి చెందిన ఘటన విషాదం నెలకొల్పింది. రెండు రోజులుగా కొనసాగిన గాలింపు చర్యల అనంతరం మంగళవారం ఉదయం అతని మృతదేహం గోదావరి మడుగులో తేలి ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. వివరాల్లోకి వెళ్తే... బాషా ఆదివారం నాడు గోదావరి మధ్యలోని లంకకు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తుండగా, లోతైన మడుగులో ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు పడవల సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. సిఐ ముత్యం రమేష్, ఎస్ఐ కొప్పుల తిరుపతి రావు నేతృత్వంలో రెండు రోజుల పాటు గోదావరిలో విస్తృతంగా శోధన చేపట్టారు. చివరికి మృతదేహం లభ్యమవడంతో పోలీసులు దానిని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం పంపించారు. మృతుడు పేద కుటుంబానికి చెందినవాడైన షేక్ బాషాకు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే ఏకైక ఆధారం అయిన బాషా మృతి పట్ల గ్రామం లో శోకసంద్రంలో మునిగిపోయింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే



ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# కోతుల బారి నుంచి రక్షించండి

### రేంజ్ అధికారికి వినతి




ములుగు టౌన్ , అక్టోబర్21, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడద తొలగించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ములుగు అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి డోలి శంకర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రాజేందర్ మాట్లాడుతూ.. అడవుల్లో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని, వివిధ ప్రాంతాల నుంచి కోతులను పట్టించి ఇక్కడ వదిలివెళ్తున్నారని ఆరోపించారు. ములుగు ఏరియాలో ఉన్న కోతులు ప్రజలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి కోతులను పట్టించి అడవుల్లో వదిలివేయాలని కోరారు. శాశ్వత పరిష్కారం చూపి ప్రజలను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండి.గపూర్ పాషా, అలువాల ఐలయ్య, రత్నం ప్రవీణ్, కొర్ర రాజు, పసుల కోటయ్య, కలువల రవీందర్, రెడ్డి రామస్వామి, జన్ను దేవేందర్, బాలేశ్వర్ , పల్లె నరసయ్య, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడిపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తుల ఆహ్వానం

### వర్ధన్నపేట వ్యవసాయ అధికారి విజయకుమార్

వర్ధన్నపేట అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : సబ్సిడిపై రైతులకు ప్రభుత్వం అందించే వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నమని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి విజయ్కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025-26 నం వత్సరానికిగాను వ్యవసాయ యాత్రీకరణ పథకం కింద వర్ధన్నపేట మండలానికి వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం ఈ కింది విధంగా కేటాయించినట్లు పేర్కొన్నారు.

**బ్యాటరీ స్ప్రేయర్లు మొత్తం - 195 యూనిట్లు.**

(జనరల్ -145, ఎస్సీ-35, ఎస్టీ- 19.) పవర్ స్ప్రేయర్లు మొత్తం 41 యూనిట్లు. (జనరల్-31, ఎస్సీ- 6, ఎస్టీ- 4)పవర్ విడర్సు మొత్తం- 2 యూనిట్లు. (జనరల్ -1, ఎస్సీ- 1) బ్రష్ కట్టర్లు మొత్తం- 3 యూనిట్లు. (జనరల్ -2, ఎస్సీ- 1.)పవర్ టిల్లర్లు మొత్తం- 2 యూనిట్లు. (జనరల్ -1, ఎస్టీ- 1) గడ్డి చుట్టలు కట్టే యాంత్రలు మొత్తం -2 యూనిట్లు (జనరల్-1, ఎస్టీ- 1.) పై ఆరు రకాల యంత్రాల కోసం మెత్తం రూ.13లక్షల80వేలు బడ్జెట్ కేటాయించినట్లు ఏవో విజయ్కుఎర్ తెలిపారు. 5ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన చిన్న సన్నకారు. మహిళ రైతులకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50శాతం సబ్సిడి వర్తిస్తుందని తెలిపారు. ఇతర రైతులంచు 40 శాతం సబ్సిడి ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ పట్టాపాను బుక్ ఆధార్కార్డు జిరాక్సును జత చేసి 30 అక్టోబర్ 2025 తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు గడ్డి చుట్టలు కట్టే యంత్రానికి దరఖాస్తు చేయదలచిన రైతులు పై పత్రాలతో పాటు ట్రాక్టర్ ఆర్సి జిరాక్సు సైతం జతా చేసి వ్యవసాయ విస్తరణ అదికారి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# కళ్యాణ మండపాన్ని త్వరగా ప్రారంభానికి సిద్ధం చేయండి

## తహసీల్దార్ కార్యాలయం లో పనులు పెండింగ్ లేకుండా చూడండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



పాలకుర్తి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల ప్రజల వినియోగాలకు అనుగుణంగా సోమేశ్వర కళ్యాణ మండపం పనులు ఉండాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళవారం పాలకుర్తి మండలం లోని తహసీల్దార్ కార్యాలయాన్ని, సోమేశ్వర కళ్యాణమంటపాన్ని ( ఫంక్షన్ హాల్ ) కలెక్టర్ సందర్శించి.. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ముందుగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి... ..పలు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.రెవిన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ ఉండద్దని సూచించారు.అనంతరం మండల సమైక్యకు సంబంధించిన సోమేశ్వర కళ్యాణమంటపానికి వెళ్లి... అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను చూసారు.నవంబర్ మొదటి వారంలో కళ్యాణమండపం ( ఫంక్షన్ హాల్) ప్రారంభం చేసుకునే విధంగా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావాలన్నారు.ఫంక్షన్ హాల్ ఏర్పాటు కి కావలిసిన చైర్స్, డెకరేషన్ ఐటమ్స్,



సివిల్ వర్క్స్, ఫాల్ సీలింగ్ వర్క్స్, పెయింటింగ్, నేమ్ బోర్డు తదితర పనులు త్వరగా పూర్తి కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, మండల తహసీల్దార్ నాగేశ్వర చారీ, డి ఆర్డీ ఓ వసంత,ఏ డి పి ఆర్ ఓ నూరుద్దీన్, డి ఎల్ పి ఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్, ఏపిఎం చంద్రశేఖర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, మండల సమైక్య అధ్యక్షురాలు గునిగంటి భాగ్యలక్ష్మి, సీసీ వెంకటేశ్వర్లు ఇంజనీరింగ్



అధికారులు పాల్గొన్నారు.






# తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ – 2047' సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వ తేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

## సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్ విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 21, మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తూ





అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా జిల్లా లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే అకాల వర్షం వచ్చినప్పుడు తదితర సందర్భాలల్లోప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు.ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తి దయాకమన్నారు. పోలీస్ అమరుల త్యాగాలను వృధా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా లో శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటున్నారన్నారు. కార్యక్రమం లో ఏ ఎస్ పి పండరి చేతన్, ఘన్ పూర్, వర్ధన్నపేట ఏసీపీలు, రఘునాథ్ పల్లి, నర్మెట్ట, వర్ధన్నపేట, పాలకుర్తి, జనగాం సిఐలు, స్టేషన్ఘన్పూర్ ఎస్హెచ్ఓ, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు



# అంతా నా ఇష్టం..?

### యథేచ్ఛగా విద్యుత్ చౌర్యం

### వ్యవసాయ బోర్ ను కమర్షియల్ కు వాడుకొంటున్న వైనం

### పంచాయతీ అనుమతులు సైతం నిల్.?

మల్హర్, అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : హెచ్ పి పెట్రోలు బంకు నిబంధనలు బేఖాతరు చేస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం పెట్రోలు గన్ ట్యాపరింగ్ చేయడం వినియోగదారుడు గమనించి నిలదీసిన విషయం పై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఈ బంకులో వినియోగదారులకు అందించాల్సిన సేవలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపించాయి. ఇటు వినియోగదారులకే కుచ్చు టోపి పెడుతున్న నిర్వాకమే కాకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ఈ బంకు అవసరానికి ఉచిత వ్యవసాయ కనెక్షన్ బోర్ నుంచి నీటిని ఓ ప్రత్యేక కుండి లో లిఫ్ట్ చేసి దాని ద్వారా గుట్టు చప్పుడు కాకుండా సింగిల్ ఫేస్ మోటార్ ద్వారా బంకు అవసరానికి వాడుకుంటున్నారు. పైకి కమర్షియల్ కు అనుగుణంగా సోలార్ నెట్ మీటర్ క్యాటగిరి 2 కింద విద్యుత్తు కనెక్షన్ తీసుకుని వ్యవసాయ బోరు ద్వారా వాటర్ కుండి నుండి లిఫ్ట్ చేసి కమర్షియల్ అవసరాలకు వాడుకొవడం కొసమెరుపు. మీటరు ఉన్నప్పటికీ అది తిరగకుండానే నిటి కోసం వ్యవసాయ బోర్ నుంచి విద్యుత్తు వినియోగించుతూ ఏడాదిగా విద్యుత్ శాఖ అధికారులకే మస్కా



కొడుతున్నారు. ఈ విషయం పై విద్యుత్ శాఖ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాలి. ఇదిలా ఉండగా బంకు ఏర్పాటు కు ముందు టౌన్ ప్లానింగ్ అనుమతి తప్పనిసరి. అటు టౌన్ ప్లానింగ్ ఉందో లేదో తెలియదు కానీ పంచాయతీ నుంచి మాత్రం అధికారికంగా భవన నిర్మాణంకు అనుమతి లేకుండానే నిర్మాణం చేసి ప్రారంభించినట్లుగా తెలుస్తుంది. ఇప్పటికైన ఇటు పంచాయతీ, విద్యుత్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## సాస్కి పథకం అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### నవంబర్ 30 లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం

### కమిషనర్ తో కలసి సమావేశం లో పాల్గొన్న మేయర్

వరంగల్ టౌన్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: సాస్కి పథకం అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి పాల్గొని సాస్కి ప్రతిపాదనల రూపకల్పనల పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సాస్కి ప్రతిపాదనలను 30 నవంబర్ 2025 లోగా అధికారులు పథకానికి సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకొని వ్యూహాత్మక ప్రణాళికతో స్థలాలను గుర్తించి, తగిన డాక్యుమెంటేషన్తో అన్ని అంశాలను క్రోడీకరించి ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. సాస్కి పథకం లో భాగం గా చారిత్రాత్మక నేపథ్యం కలిగిన నగరం లో పురాతత్వ విధానాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని, నైబర్ హుడ్ ప్రణాళిక అంశం లో పాదచారులు నడిచే మార్గాలను అభివృద్ధి చేయడం, మౌలిక వసతులను కల్పించడం, ప్రజలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టడం తో పాటు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ,పార్కుల అభివృద్ధి, ఓపెన్ స్పేస్ లను అభివృద్ధి చేయడం స్పాంజ్ సిటీ కాన్సెప్ట్ లో భాగం గా నగరం లో స్పాంజ్ పార్క్ ఏర్పాటు చేయడం, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలన్నారు. సిటీ గ్రీన్ కార్యక్రమం లో భాగం గా నగరం లో 50 ఎకరాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం తో పాటు నగరం లోగల చారిత్రాత్మక (పురాతన) బావులను పునరుద్ధరించే అంశాలను పొందుపరచాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత, డి ఈ శివానంద్, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రావడంలేదని మనస్థాపంతో భర్త ఆత్మహత్య

### బస్వరాజుపల్లి శివారు కుంటలో మృతదేహం లభ్యం

### సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్ఐ అశోక్





గణపురం రూరల్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: తన భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది నగరంపల్లి గ్రామానికి చెందిన మంగ నరేష్ (34) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మంగ నరేష్(34) అనే వ్యక్తి భూపాలపల్లి భాస్కర్ గడ్డకు చెందిన భాగ్యలక్ష్మీతో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా మూడు నెలల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి భూపాలపల్లిలోని తల్లి గారి ఇంటికి వెళ్లింది. దీంతో నరేష్ ఈ నెల 19న భార్యను ఇంటికి తిరిగి రమ్మని ఒప్పించేందుకు నరేష్ భూపాలపల్లికి వెళ్లగా. ఆమె కాపురానికి రానని చెప్పడంతో నరేష్ తిరిగి నగరం పల్లిలోని తన ఇంటికి వచ్చాడు. తిరిగి అదే రోజు నరేష్ పని ఉందని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. నరేష్ మూడు రోజుల నుండి సమాచారం లేకపోవడంతో ఆందోళన చెందిన అతని తల్లిదండ్రులు కొడుకు ఆచూకీ కోసం ప్రయత్నం చేశారు. కాగా, మంగళవారం బస్వరాజుపల్లి శివారు ఓ కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులు నరేష్ మృతదేహం కనబడడంతో పోలీసులకు, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రేఖ అశోక్, సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీసి, పంచనామా నిమిత్తం భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు

### అదనపు డిసిపి రవి




హనుమకొండ, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని అదనపు డిసిపి రవి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. అడిషనల్ డిసిపితో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరు స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అదనపు డిసిపి మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తేదీ వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా అదనపు డిసిపి వెల్లడించారు. కార్యక్రమములో అదనపు డిసిపిలు సురేష్, ప్రభాకర్ రావు పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.



# రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దు

## కిసాన్ కపాస్ ఆప్ పై రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ అధికారి కళ్యాణి



టేకుమట్ల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: ప్రత్తి సాగు చేసిన రైతులు తమ ప్రత్తిని విక్రయించడానికి మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని టేకుమట్ల మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కిసాన్ కపాస్ ఆఫ్ పై రైతులకు అవగాహన కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిని కళ్యాణి హాజరై మాట్లాడుతూ పారదర్శకంగా క్రమబద్ధీకరణ మధ్యవర్తులను అరికట్టడానికి రైతుల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం' కిసాన్ కాపాస్ ఆప్ ' తీసుకువచ్చిందని, ఈ ఆప్ వై రైతులకు గ్రామాలలో వ్యవసాయ అధికారులు ఈనెల 24వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఆప్ లో నమోదు చేసుకున్న రైతులు మాత్రమే సిసిఐ కొనుగోలు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా తమ ప్రత్తి ని విక్రయించి మద్దతు ధర పొందగలరని ఏవో కళ్యాణి తెలిపారు. టేకుమట్ల మండల వ్యాప్తంగా 6100 మంది రైతులు 9600 ప్రత్తి పంటను సాగు చేయడం జరిగిందని, రైతుల వివరాలను సర్వే నెంబర్ల వారిగా డిజిటల్ క్రాప్ బుకింగ్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని, పత్తిని రైతుల వివరాలు గ్రామపంచాయతీలలో అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రత్తిని అమ్ముకోవాలంటే రైతులు తమ ఆధార్ నెంబర్ను అనుసంధానం అయినా మొబైల్ నెంబర్ను తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఈ నెల 24వ తేదీ లోపుఅప్డేట్ చేసుకోవాలని, కిసాన్ కపాస్ ఆప్ ను రైతులు ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని తమ రిజిస్టర్ మొబైల్ నెంబర్ కి ఓటిపి ద్వారా లాగిన్ అయి స్లాట్ బుక్ చేసుకోవాలని, రైతులు తమ ఆధార్ కార్డు ఫోటోను అప్లోడ్ చేయాలి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మార్కెట్ పేరు, తేదీ,సమయము రైతులు అమ్ముకోవాల్సిన సరాసరి ప్రత్తి క్వింటాళ్ల నమోదు చేసుకోవాలని, స్లాట్ బుక్ చేసిన రైతులు ఏదైనా అనివార్య కారణాలవల్ల ప్రత్తి అమ్మ లేనిచో 24 గంటల ముందు స్లాట్ బుకింగ్ రద్దు చేసుకోవాలి, కౌలు రైతులు ప్రత్తి అమ్మకం కోసం వ్యవసాయ విస్తరణ అధికారి లాగిన్ లో వారి కౌలు వివరాలు నమోదు చేసుకుని, ప్రత్తి అమ్మకాలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరగాలి

### నేర ప్రవృతి కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలి

### సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఈస్ట్ జోన్ డీసీపీ - అంకిత్ సాంగ్వార్



గీసుగొండ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషన రేట్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ సాంగ్వార్ ఐపీఎస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం గీసుగొండ పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు,ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించడం,నమోదైన రికార్డులు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేసులలో దర్యాప్తు త్వరితగతిని పూర్తిచేసి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా పనిచేయాలని,రికార్డు నిర్వహణ విధానం,అలాగే డ్రగ్స్,గాంజా వంటి ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాల పై గట్టి నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు, ఈవిటీ జింగ్ ,పబ్లిక్ న్యూసెన్స్ జరగకుండా సమర్ధవంతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు.సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి సారించి,డ్యూటీ సమయంలో సిబ్బందికి సరైన విశ్రాంతి,ఆరోగ్య పరిరక్షణ,పనిలో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కాగా టెక్ టీమ్ పనితీరు గురించి పరిశీలించి,తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ సీఐ విశ్వేశ్వర్,ఎస్ఐలు కుమార్,రోహిత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## దైవ దర్శనానికి వచ్చి ఒకరు మృతి

తాడ్వాయి అక్టోబర్ 21మేజర్ న్యూస్ సూర్య : మేడారానికి దైవదర్శనానికి వచ్చి ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కథనం ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూరుగుపాడు మండలానికి చెందిన దానూరి సాయి గౌతమ్ (17)మృతి చెందాడు. ఈనెల 18న స్నేహితులతో కలిసి మేడారం వచ్చారు. భోజనం చేసిన అనంతరం స్నేహితులతో కలిసి జంపన్న వాగు పుణ్య స్నానాలు ఆచరించేఅందుకు వెళ్లి గల్లత్తయ్యాడు.అనంతరం స్నేహితులు వాగు పరిసరాలను పరిశీలించినప్పటికీ దొరకకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం మాతృదేహం జంపన్న వాగులోని ఊరటం కాజ్ వే సమీపంలో మృతదేహం దొరికింది. తన అన్నయ్య ఎలాంటి అనుమానాలు లేవని అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## వేగవంతంగా గ్రీనరీ పనులను పూర్తి చేయండి

### కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో పనుల పరిశీలన



వరంగల్ టౌన్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: వేగవంతంగా గ్రీనరీ పనులను పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో కొనసాగుతున్న పనులను వైస్ చైర్మన్ క్షేత్ర స్థాయి లో వాటి పురోగతిని పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కుడా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు దాదాపు గా పూర్తి అయిన దృష్ట్యా మిగిలిన ప్యాచ్ వర్క్ పనుల పూర్తి పై దృష్టి సారించి గ్రీనరీ పనులను పూర్తి చేసి త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కుడా హార్టికల్చర్ అధికారి ఆసిఫ్ తో పాటు ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారం మండలంలో ఎమ్మెల్యే పర్యటన

## - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
## - కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 21 : మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య కొత్తపేట,గంధంపల్లి,బాలాజి పేట గ్రామాలలో నూతన అంగన్వాడి భవనాలకు శంకుస్థాపనలు చేశారు. బయ్యారం,జగ్గుతండా,వెంకట్రాంపురం



గ్రామాలలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. నామాలపాడు, కొత్తపేట గంధంపల్లి జగ్గుతండా, బాలాజిపేట, వెంకట్రాం పురం గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిధారుల చెంతకు వెళ్లి వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. బిల్లుల విషయంపై ఆరా తీశారు. నామాలపాడు గ్రామపంచాయితి పరిధిలోని రైతుల కోసం 33/11కెవి 32లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,చాపల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి,పగడాల శ్రీను,మండా నాగరాజు,పలు శాఖల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



## - ఏఎస్సై చందర్

దంతాలపల్లి అక్టోబర్,21 మేజర్ న్యూస్ (సూర్య): దేశం కోసం,సమాజంలో శాంతి పరిరక్షణకై అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఏఎస్సై చందర్ అన్నారు. ఎస్సై పిల్లల రాజు ఆదేశానుసారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై చందర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోయారని,దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీస్ అమర వీరులకు ఎంత చేసిన రుణం తీర్చుకోలేమని అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను అందరం అనుక్షణం స్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. దేశ రక్షణే ప్రధాన లక్ష్యంగా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ నిత్యం సేవ చేసిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు,జెన్నయ్య,ఆకుల గణేష్,శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, సురేష్ సాయి కృష్ణ ల,యాకయ్య, స్వాతి,పూజిత, స్వప్న,ప్రియాంక,జ్యోతి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రమాద రహితంగా దీపావళి జరుపుకోవాలి

## - కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్



కొత్తగూడ అక్టోబర్ 21 (మేజర్ న్యూస్ (సూర్య) : దీపావళి పండుగను ఆనందంగా, ప్రమాదరహితంగా జరుపుకోవాలని కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. టపాసులు పేల్చేటప్పుడు నిర్లక్ష్యం ప్రాణాంతక మవుతుందని హెచ్చరి ంచారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే టపాసులు పేల్చాలని, గ్యాస్ సిలిం డర్లు, పెట్రోలు, డీజిల్ వంటి ద్రవ ఇంధనాల సమీపంలో టపాసులు కాల్చరాదని సూచిం చారు. బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలిగించ కుండా, శబ్ద కాలుష్యం నియంత్రణ నిబంధనలు పాటించాలని సూచిం చారు. అనుమతి లేకుండా టపాసుల దుకాణాలు లేదా గిడ్డంగులు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పండుగ సురక్షితంగా, సంతోషంగా సాగుతుందని ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం

## - సర్వాయి పాపన్న విగ్రహానికి కుల మతాలకు అతీతంగా విరాళాలు అందించడం సంతోషదాయకం
## - కటాక్షపూరు మాజీ సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్





ఆత్మకూరు అక్టోబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య) : ఆత్మకూరు మండలం కటాక్ష పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి విరాళం కేశెట్టి ప్రభాకర్ 50116 రూపాయలు మహ్మద్ సలీం పాష 10016/- రూపాయలు అందించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు కులమతాలకు అతీతంగా విరాళం అందించడం సంతోషదాయకమన్నారు . ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మచ్చిక రవి, గౌడ సంఘం నాయకులు బత్తిని సునీల్, మనోజ్ ,దేవేందర్, శ్రీనివాస్,నరేష్,మొగిలి,రాజన్న తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం


- పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. రైతులు పండించిన పంటను పరిశీలించి కొనుగోలు కేంద్రాల సదుపాయాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్షించి స్థానిక రైతులతో ముచ్చటించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవాలిసిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని, రైతులను ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే సమాచారం ఇవ్వాలని, ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించి రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయని, రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ నీలారపు వేణు యాదవ్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు విజయ డైరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి బర్రె దాడితో మేకల కాపరి మృతి





కొత్తగూడ అక్టోబర్ 21 (మేజర్ న్యూస్ (సూర్య) : అడవి దున్న దాడితో మేకల కాపరి మృతి చెందిన ఘటన కొత్తగూడ మండలంలో చోటుచేసుకుంది గ్రామస్తుల తెలిపిన పూర్తి వివరాలకై కొత్తగూడ మండలంలోని కార్లాయి గ్రామానికి చెందిన మేకల కాపరి కల్తి గోవింద్ (50) గోవింద్ ఈనెల 18న మేకల కాయడానికి సమీపా అటవీ ప్రాంతానికి వెళ్లి తిరిగి రాలేదు రెండు రోజుల తర్వాత గ్రామస్తులు గాలింపు జరపగా అటవీ ప్రాంతంలో కుళ్ళిపోయిన మృతదేహం కనిపించింది. శవం పక్కన అడవి దున్న పిల్ల మృతదేహం కూడా కనిపించడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చనిపోయిన అడవిదున్న దూడ నోటి వద్ద నురగ ఉండటంతో పాము కాటుక మృతిచెందినట్లు ఊహిస్తున్నారు. దూడ మృతి చూసేందుకు వెళ్లిన గోవింద్ పై కోపంతో తల్లి అడవి బర్రె దాడి చేసి ఉండవచ్చు అని గ్రామస్తులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న కొత్తగూడ ఎస్ఐ రాజకుమార్ సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ



లింగాలఘణపురం అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండల కేంద్రంలో వడిచర్ల గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండి చంద్రయ్య మరణించిగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేర్ హౌస్ నిర్మాణానికి శ్రీకారం

- అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే



దేవరుప్పుల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పథంలో మరో ముఖ్యమైన అడుగుగా, దేవరుప్పుల మండలంలోని మన్ పహాడ్ గ్రామ శివారు దాదాసాహెబ్ కాలనీ దగ్గర వేర్ హౌస్ (గోదాం) నిర్మాణంకు సంబంధించిన స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి స్వయంగా పాల్గొని అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. రైతుల పంటల నిల్వ సౌకర్యాల కొరతను తొలగించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే ఈ వేర్ హౌస్ నిర్మాణానికి ముందడుగు వేశారు. గత కొన్ని నెలలుగా రైతుల సమస్యలను సమీక్షించి, గోదాం అవసరాన్ని గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం జరిపిన ఫలితంగానే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పంట పండించి రైతు ఇబ్బందులు పడకూడదు. పంట కోసిన తర్వాత నిల్వ సదుపాయం లేక రైతులు నష్టపోతున్నారు. ఈ వేర్ హౌస్ నిర్మాణం పూర్తయితే, రైతులు తమ ధాన్యాన్ని, నూనెగింజలను, పప్పు దినుసులను సురక్షితంగా నిల్వ చేసి తగిన సమయంలో మంచి ధరకు విక్రయించగలరు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నాం. రైతు సమస్యల పరిష్కారం కోసం ఎక్కడైనా వెనుకాడను. రైతు సంతోషం మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. వేర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత, ఆ ప్రాంతంలోని రైతులకు ఒకే కేంద్రంగా నిల్వ సదుపాయం అందుబాటులోకి రానుంది. పంట నష్టాలు తగ్గి, ధాన్య నాణ్యత కాపాడబడే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు. స్థల పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు రెవిన్యూ అధికారులు, దేవరుప్పుల మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : విదేశీపర్యటన దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరాగని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషియల్ మీడియా కోఆర్డినేటర్ లోడంగి అశోక్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ మదార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మగాని భాస్కర్,అశోక్ నాయక్ ఉన్నారు.

## బహుమతులు అందజేత



పాలకుర్తి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలోని కళ్యాణం షాపింగ్ మాల్ యాజమాన్యం నిర్వహించిన దసరా, దీపావళి, లక్కీ డ్రా లో 780 మంది కస్టమర్లు కూపన్లు కొనుగోలు చేశారు. అట్టి కూపన్లలో సోమవారం సాయంత్రం డ్రా తీయగా విజేతలుగా గూడూరు గ్రామం ఎండి నజీర్,పాలకుర్తి జీడి ఎస్విక,మాదాపురం సతీష్ , తమ్మడపల్లి జి రమ,ఇప్పగూడెం,ఎం కరుణాకర్,గూడూర్ పట్టురీ రాకేష్ ,ఈరవెన్ను బిరు సోమన్న ,ముత్తారం ఎల్ మంజుల 10 మంది కస్టమర్లకు 21 ఇంచుల స్మార్ట్ టీవీల ను అందించారు . ఈ సందర్భంగా కళ్యాణం షాపింగ్ మాల్ యజమానీ శ్రీదర్ మాట్లాడుతూ.. కస్టమర్ల నమ్మకమే పెట్టుబడిగా నాణ్యమైన వస్త్రాలు అందించడమే మా షాపింగ్ మాల్ ప్రత్యేకత అన్నారు. మాకు సహకరించిన కస్టమర్లకు, మండల పరిసర గ్రామ ప్రజలకు,మిత్రులందరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి అశోక్,సభ్యులు పాల్గొన్నారు.

# అన్న వితరణ ఓ గొప్ప పుణ్యకార్యం

- ఆర్యవైశ్య సంఘం సహకారంతో అన్నదానం
- ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇరుకుల శ్రీనివాస్

దేవరుప్పుల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలో మంగళవారం అమావాస్య సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇరుకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని, అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుందన్నారు. అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని, అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయన్నారు. అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రతి నెల అమావాస్య రోజు దేవరుప్పుల మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ కోశాధికారి యామ సంతోష్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రామయ్య బెలిదే నరసయ్య యమా రాములు శ్రీరంగం సందీప్ మాశెట్టి గౌతమ్ బుక్క శ్రీధర్ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





దంతాలపల్లి,అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య):మండలం కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్స్ లో మంగళవారం పెద్దముప్పారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఈదురు రామచంద్రయ్య మనుమరాలు పాలకుర్తి గ్రామానికి చెందిన గారే భవాని- రాంబాబుల కుమార్తె సాక్షికరాం నిర్వహించిన మొదటి పుట్టినరోజు వేడుక కార్యక్రమానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.వారి వెంట ఓలాద్రి మల్లారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు,నాగిరెడ్డి వెంకట్ రెడ్డి, తండా రాములు,మద్దిరాల వీరస్వామి,మిడతపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నేలకొరిగిన వరి

- దిక్కుతోచని స్థితిలో రైతులు
- వరి కొతల సమయం వరుణుడి ప్రతాపం రైతుల గుండె గుబెల్



బచ్చన్నపేట అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని కేసిడిపల్లి, బోనకులూరు, కొడవటూరు, బండనాగారం, కట్కూరు పలు గ్రామాలలో అకాల వర్షంతో వరి కోతల సమయంతో ఒక్కసారిగా వరుడు ప్రతాపం చూపించడంతో ఆరుగాలం పండించిన రైతు గుండె పగిలిపోయింది. ప్రస్తుతం వరి కోతల సమయం ఒక్కసారిగా వర్షం రావడంతో వరి చెల్లెలు మొత్తం నీరు నిలవడం తో వరి కోతలు నిలిచిపోయాయి. వరి కోసే యంత్రం గంటకు 1800 నుంచి 2400 కాగా ,నీటిలో కోసే బెల్టు యంత్రాలకు 3000 నుంచి 4000 అవుతుందని రైతులు ఏమి చేయాలో దిక్కుతో ఉన్నారు.వరి కోతలు మొదలై రైతులు తలదన్నుకుంటున్న వేళ అకాల వర్షాలు మరోసారి వ్యవసాయ రంగాన్ని కుదిపేశాయి. ఆశగా ఎదురు చూసిన పంట చేతికి రాకముందే వానల రూపంలో ముప్పు రూపుదాల్చింది. కొన్ని చోట్ల వరి కోసి పొలాల్లో ఉంచిన సమయంలోనే వర్షం రావడంతో పంట తడిసిపోగా, మరికొన్ని చోట్ల కోతకు ముందే వరి చెట్లే నేలకొరిగాయి.ఒక ఏడంతా కష్టపడి సాగు చేశాం. డీజిల్ ధరలు, ఎరువుల ఖర్చులు భరించాం. ఇప్పుడు చేతికి రాని పంట చూసి మనసు బాధతో నిండిపోయింది,అని రైతులు వాపోతున్నారు.

# పాఠశాల పర్యవేక్షణ బాధ్యత పిఎస్ హెచ్‌ఎంలకే ఉండాలి

- బుర్ర రమేష్



దేవరుప్పుల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత పూర్తిగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలోనే జరగాలని ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి, దేవరుప్పుల మండలంలోని కడవెండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యవేక్షణలో భాగంగా పిఎస్ హెచ్ఎం లను నోడల్ ఆఫీసర్లుగా ఎస్జీటీ ఉపాధ్యాయులను మెంబర్స్ గా నియమించాలని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో జీవో నెంబర్ 70 తేదీ 10 అక్టోబర్2025 ద్వారా ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంలో కొన్ని ఉపాధ్యాయ సంఘాలు దానిని వ్యతిరేకిస్తున్నాయని ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం గురించి, లెసన్ ప్లాన్ గురించి టీచర్ డైరీ గురించి పూర్తి అవగాహన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని , ఆ విషయాన్ని గుర్తించే ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను పీఎస్ హెచ్ఎం లకు ఇచ్చిందని తెలిపారు. గతములో వేతన కేంద్రాలు (పే యూనిట్స్ ) నిర్వహణ బాధ్యత పిఎస్ హెచ్ఎంలు మాత్రమే చేసే వారని, తక్షణమే ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి ప్రాథమిక పాఠశాలల మీద పిఎస్ హెచ్ఎంలు మాత్రమే పర్యవేక్షణ చేయాలని కోరారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్లుగా, మండల విద్యాధికారులుగా కేవలం పీఎస్ హెచ్ఎం లను మాత్రమే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



- ఇండియా ప్రజాబంధు పార్టీ జనగామ కంటెస్టెంట్ ఎమ్మెల్యే గంధమల్ల ఇస్తారి

బచ్చన్నపేట అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల ప్రజలకు ఇండియన్ ప్రజా బంధు పార్టీ జిల్లా నాయకులు జనగామ కంటెస్టెంట్ ఎమ్మెల్యే గంధమల్ల ఇస్తారి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపే దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా తగు జాగ్రత్తలతో పండగ జరుపుకోవాలని చీకట్లో తొలగించి వెలుగును అందించే దీపావళి పండుగ సందర్భంగా మీ జీవితం లో ఎప్పుడు ఈ దీపాల వంటి వెలుగులతో నిండి పోవాలని ఆశిస్తూ మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**– నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చేరుకుపల్లి నరేందర్**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 21 : దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని బయ్యారం మండల కేంద్రానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ యువతకు సూచించారు. విద్యావంతులు సైతం రాజకీయాల్లో వస్తున్నారని,ఇది స్వాగతించాల్సిన విషయమని అన్నారు.ఎన్నికలప్పుడే కష్టపడితే రాజకీయాల్లో రాణించలేమని చెప్పారు. ప్రజాప్రతినిధులకు హాలీడేస్ ఉండవని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు.ఇదే లక్ష్యంతో పని చేసి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సక్సెస్ అయ్యానని తెలిపారు.రాజకీయాల్లో పదవులతో వ్యక్తిత్వం పెరగదని ఆయన అభిప్రాయపడ్డారు.చేసిన అభివృద్ధి పనులతో పాటు మన ప్రవర్తన, ప్రజలతో నడుచుకొనే విధానంతో గుర్తింపు తెస్తుందని చెప్పారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో యువత పాత్ర మరువలేనిదని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చెయ్యడానికి యువత ముందుకు వచ్చి పోటీ చెయ్యాలని,అలాగే కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థుల గెలుపుకై యువత ముందుకు వచ్చి కృషి చెయ్యాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను లోటు బడ్జెట్ ఉన్న నెరవేరుస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు.ఆదాయ వనరులు పెంచుకోవడంలో సీఎం రేవంత్‌రెడ్డి అద్భుతమైన పాలన దక్షతతో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు వచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.



# క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

**- జిల్లా అదనపు కలెక్టర్లకు వినతి పత్రం అందజేత**
**- సంఘీభావం తెలిపిన సిపిఐ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్**
**- క్రీడాకారులను ఆదుకోవాలని న్యూ మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్**



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణలో అన్ని క్రీడా సంఘాలు ఫెడరేషన్లు 2016 లో ఏర్పడ్డ నూతన జిల్లాల అన్నింటికీ అధికారిక గుర్తింపు ఇవ్వాలని నేడు న్యూ మహబూబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ఆందోళన చేశారు ఈ సందర్భంగా న్యూ మహబూబాబాద్ జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ క్రీడా సంఘాలకు ఫెడరేషన్లకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు కొత్త జిల్లాల ప్రాతిపదికన ఎస్ జి ఎఫ్ ఐ మరియు క్రీడా సంఘాల రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ మరియు జట్ల ఎంపిక జరగాలని, ప్రస్తుత 2025‌ు 26 విద్యా సంవత్సరంలో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ ఐ హై స్కూల్ మరియు ఇంటర్ కళాశాల ఉమ్మడి జిల్లాల సెలక్షన్స్ ప్రక్రియలో కొత్త జిల్లాల నుండి సెలక్షన్ కమిటీ లో కనీసం ఒకరికి ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమీపాన 9 కోట్ల



రూపాయలతో టెండర్లు పిలిచి క్రీడా మైదానాన్ని చదివిన చేసి వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ అన్ని జిల్లాలకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ ప్రాంతంలో వందలాదిమంది క్రీడాకారులు ఉన్నారని వారికి ప్రతిభను వెలికి తీసే విధంగా అధికారిక గుర్తింపుని ఇచ్చి మానుకోట స్థాయిని రాష్ట్ర జాతీయ స్థాయికి వెళ్లే దిశగా అధికారులు ఇక్కడ ఉన్న ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓసి క్లబ్ ను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని దాన్ని ఇండోర్ స్టేడియం గానీ ప్రజల బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని కోరారు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరుగుతున్న ఎస్జీఎఫ్ క్రీడాకారుల ఎంపికలో కొత్త జిల్లాల నుండి సెలెక్టర్లను పంపించి నూతన సెలెక్టర్ ల ప్యానల్ ఏర్పాటు చేయాలని కోరారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్లకు ఇద్దరికీ వినతి పత్రాలు అందజేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని బి అజయ్ సారధి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు కుమార్ సభ్యుడు రావుల నవీన్ రెడ్డి ధర్మచరణ్ రెడ్డి జై నీల్ హేమంత్ పోలేపాక చరణ్ మనీష్, రాజేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ లో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడా సంఘాలకు గుర్తింపునియాలని న్యూ మహబూబాద్ జిల్లా క్రికెటర్ అసోసియేషన్ చేస్తున్న ఆందోళనకు సిపిఐ ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ పక్షాన సంఘీభావం తెలిసి పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్ ఎండి మహమూద్ లు పాల్గొన్నారు



# నర్సింహులపేట కల్లుగీత కార్మిక సంఘు మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక







నర్సింహులపేట అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో కల్లు గీత కార్మిక సంఘం ఐదో మండల మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న హైజరై వీరి ఆధ్వర్యంలో మండల కల్లుగీత కార్మిక సంఘ నూతన కమిటీని ఏకగ్రీవం చేశారు.అధ్యక్షులు డొనికెని రామన్న,ప్రధాన కార్యదర్శి చిర్ర సతీష్, ఉపాధ్యాక్షులుగుండగాని వెంకన్న,కోశాధికారి దొంతు రాంమూర్తి, సహాయక కార్యదర్శి:-చలమల్ల వెంకన్న,గౌరవ అధ్యక్షురాలు:- చలమల్ల యాదగిరి,సోషల్ మీడియా కన్వీనర్:-కోల యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాలు భూమి ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియ విడుదల చేయాలని, గీతా వృత్తి రక్షణ కోసం 500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి గీతా వృత్తి చేసే ప్రతి కార్మికునికి మోటార్ బైక్, 50 ఏండ్లు నిండిన కార్మికులకు పెంచన్, గీతా కార్మికులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నూతన కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు డొనికెన రామన్న మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపుతు, కల్లుగీత కార్మిక సంఘం హక్కుల సాధన కోసం పోరాడతానని గీతా కార్మికుల ఐక్యత కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు గునిగంటి మోహన,గౌడ కుల అధ్యక్షులు డొనికెన జంపన్న, రాంపెల్లి రమేష్, సీతారాములు, పుల్లయ్య, మెరుగు శీను, బత్తిని బిక్షం, గాడి పెల్లి రవి, తదితరులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

పాలకుర్తి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన కమిటీ పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పడింది.గౌరవ అధ్యక్షులుగా పెంతల బిక్షం అధ్యక్షులు వై.ఉపేంద్ర ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రావణి,ఉపాధ్యక్షులు ఘనపురం భాగ్యలక్ష్మి సహాయ కార్యదర్శి శోభ కమిటీ సభ్యులు విజయలక్ష్మి, నిర్మల,ధరావత్ లలిత, రజిత ఆరూరి కవిత రజిత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పైన పోరాడుతూ కనీస వేతనం తదితర అంశాలపై పోరాటాలకు రూపకల్పన చేశామని తెలిపారు.

# ఎం జె పి బాలికల పాఠశాలలో దీపావళి సంబరాలు

**– ప్రిన్సిపాల్ దామెర అనిత**



ఆత్మకూరు అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మహాత్మ జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో దీపావళి పర్వదినం సందర్భంగా సాయంకాలం సంధ్య వేళలో ఆకాశాన చుక్కలు తళుక్కుమనే మెరుపులతో మెరువంగా ఈ అవని పైన విద్యార్థుల చిట్టి చేతులతో పాఠశాల ప్రాంగణంలో అందంగా,అద్భుతంగా అలంకరించిన మట్టి ప్రమిదలలో ప్రేమ అనే తైలాన్ని పోసి అందులో అనుబంధం అనే వత్తిని ఉంచి దానిని విద్యార్థుల విరబూసిన నవ్వులు అనే కాంతులతో వెలిగించి పాఠశాలకు వెలుగుల శోభను తెచ్చారు. అని ప్రిన్సిపాల్ అనిత కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ దీపావళి మన అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని,మీరందరూ చక్కగా చదువుకుని, జీవితంలో మంచి స్థానాన్ని సంపాదించి మీ జీవితంలో వెలుగులు తీసుకురావాలని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సంతోషంలో ఉపాధ్యాయునిలు ,విద్యార్థులు పాల్గొని టపాసులు కాల్చారు.

# సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**– పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

దేవరుప్పుల అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): సాంకేతిక సాయం ద్వారా రైతులు తమ వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, జాతీయ ఆహార భద్రత పోషణ మిషన్, జాతీయ నూనె గింజల మిషన్ కార్యక్రమం ద్వారా అందించే సబ్సిడీ విత్తనాలైన వేరుశనగ, వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందేలా ఈ విత్తనాలను సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. రైతులు బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అందుకే ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తుందని రైతులు పండించే ప్రతి గింజకు విలువ దక్కేలా చర్యలు తీసుకుంటామని నాణ్యమైన విత్తనాల పంపిణీతో పాటు వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా దిగుబడులు పెంచడం లక్ష్యమని అలాగే రైతులు ఈ పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు మద్దతు ధరలు సాంకేతిక సాయం ద్వారా మార్చుకోవాలని ప్రతి రైతు సంతోషంగా ఉండడమే నా లక్ష్యమని రైతులకు అవసరమైన సహకారం అందించడానికి ఎల్లప్పుడు అవసరమైన సహకారం అందించడానికి రైతు కష్టానికి గౌరవం దక్కేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆడెపు ఆండాలు, ఏడీఏ పరశురామ్ నాయక్, ఏవో దివ్య, పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఏఈవో లు సాగర్, భాస్కర్, సంతోష్, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీజేయు ప్రధాన కార్యదర్శి రాజేష్ జన్మదిన వేడుకలు

**– ఉన్నత విలువలకు ప్రాధాన్యమిస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి**

**– టీజేయు అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్**



జనగామ టౌన్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్,ఆధ్వర్యంలో టీజేయు ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాజేష్, సమాజంలో ఉన్నత విలువలకు ప్రాధాన్యం ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన తన సహచర జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు మునుముందు జర్నలిస్టుల అభివృద్ధికై పాటుపడతానని మా నినాదానమే జనం కోసమే జర్నలిస్ట్ సమాజంలో జర్నలిజం తరపున ఉన్నత సేవలు అందించుటకై నేను ఎప్పుడు ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మంగ శంకర్, ప్రధాన కార్యదర్శి సుప్రీం, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు సాంబయ్య కోశాధికారి నవీన్ చారి సహాయ కార్యదర్శులు అప్రోజు అర్జున్ కుమార్, మధు, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ



పాలకుర్తి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,నాగమళ్ళ సోమేశ్వర్,చెన్నూరి వెంకటేశ్వర్లు,దొడ్డ శంకరయ్య మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి నెల అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- రైతు బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
- పాలకుర్తి మండలంలో రైతులకు విత్తనాల పంపిణీ




పాలకుర్తి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో జాతీయ స్థాయిలో అమలు అవుతున్న జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ (ప్యాడీ) మరియు జాతీయ నూనెగింజల మిషన్ (గ్రౌండ్‌నట్) కార్యక్రమాల కింద రైతులకు విత్తనాలను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రైతు దేశానికి వెన్నెముక. రైతు బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. అందుకే ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తోంది," అని వారు పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి రైతు సంతోషంగా, స్వావలంబిగా ఉండడం నా లక్ష్యం. రైతులకు అవసరమైన సహకారం అందించడానికి ఎల్లప్పుడూ నేను ముందుంటాను. రైతు కష్టానికి గౌరవం దక్కేలా కృషి చేస్తామని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి గింజకు విలువ దక్కేలా చర్యలు తీసుకుంటామని, నాణ్యమైన విత్తనాల పంపిణీతో పాటు వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా దిగుబడులు పెంచడం లక్ష్యమని తెలిపారు. అలాగే రైతులు ఈ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, మద్దతు ధరలు, మరియు సాంకేతిక సాయం ద్వారా తమ వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.




# కంప్యూటర్ల అందజేత




జనగామ టౌన్ అక్టోబర్ 21మేజర్ న్యూస్ సూర్య : జనగామ గర్ల్స్ జూనియర్ కళాశాల నందు ఈరోజు ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో మూడు కంప్యూటర్లను కళాశాలకు ఇవ్వడం జరిగినది. ఇన్ఫోసిస్ కంపెనీ కంప్యూటర్స్ ఇవ్వడం పట్ల జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల సిడిసి చైర్మన్ శ్రీ గట్టు వెంకటేశ్వర్లు ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కళాశాల విద్యార్థినులకు ఉన్నతపరిజ్ఞానం. సాంకేతిక పరిజ్ఞానం అందుతుందని తెలియజేశారు. కళాశాలకు కంప్యూటర్లు రావడానికి సహాయపడిన ఇన్ఫోసిస్ ఉద్యోగులు రాపాక నాగరాజ్ వారి శ్రీమతి రాపాక స్వాతి కి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ కంపెనీ సీనియర్ ఉద్యోగులు శ్రీమతి రాపాక స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి నైపుణ్యం కనభరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునంద మేడం రాపాక నాగరాజు పజ్జురి జయహరిశ్ మహంకాళి హరిచందర్ బిజ్జాలనవీన్ కన్నా పరశురాములు మోశెట్టి సంతోష్ తదితరులు హాజరయ్యారు..

# పోలీస్ స్మృతిదినాన్ని పురస్కరించుకొని క్యాండిల్ ర్యాలీ

- ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్





ఆత్మకూరు అక్టోబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):పోలీస్ స్మృతిదినాన్ని పురస్కరించుకొని అత్మకూరు పోలీస్ స్టేషన్ నుండి అత్మకూరు పాత బస్ స్టాండ్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, మౌనప్రార్థన నిర్వహించి కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్ మాట్లాడుతూ, "దేశభద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని" పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు పీ. తిరుపతి, హెడ్ కానిస్టేబుల్‌లు మరియు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బాణాసంచా వ్యాపారులు

# అక్రమ విద్యుత్ వినియోగం

- విద్యుత్ అధికారుల జోక్యంతో కనెక్షన్ కట్
- మూడు దుకాణాలకు జరిమానా

గూడూరు/ అక్టోబర్ 21 మేజర్ న్యూస్( సూర్య) : దీపావళి అంటేనే క్రాకర్స్ అని అందరికీ గుర్తొస్తుంది అయితే ప్రతి దీపావళికి క్రాకర్స్ అమ్మే దుకాణాలు సంఖ్య సంవత్సరం సంవత్సరానికి పెరిగిపోతుండగా దుకాణాల్లో అగ్ని ప్రమాదాలు సైతం పెరిగిపోతున్నాయి. అయితే తాజాగా గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ దుకాణాలలో ముందస్తు సమాచారం లేకుండా కరెంట్ కనెక్షన్స్ ఇచ్చుకొని దుకాణాలు నడుపుతుండగా అది అక్రమము అని చెప్పిన వారిపై వారు ఆగ్రహం వ్యక్తం చేయగా సదరు వ్యక్తులు విద్యుత్ అధికారులకు సమాచారం అంది వేయగా అధికారులు క్రాకర్స్ దుకాణాలకు సంబంధించి కరెంటును నిలిపివేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు తో పాటు జరిమానా విధించారు. అయితే సామాన్యంగా అయితే ప్రతి సంవత్సరం క్రాకర్స్ దుకాణాలు నడిపేవారు ముందస్తుగా ఫైర్ సేఫ్టీ అధికారులకు తాత్కాల్లో అప్లై చేసుకున్న తర్వాత విద్యుత్ సిబ్బంది సదర్ షాపులకు పవర్ సప్లై చేస్తారు అలా కాకుండా కొంతమంది వారు దగ్గరలో ఉన్న కరెంట్ స్తంభాల నుండి కరెంట్ తీసుకొని క్రాకర్స్ దుకాణాల కు ఇవ్వడంతో కొన్నిసార్లు అనుకొని విద్యుత్ ప్రమాదాల వల్ల పెద్ద మొత్తంలో ఉండే బాంబులు ఒక్కసారిగా పేలిపోతే భారీ ప్రమాదం చోటు చేసుకుంటుంది. అయితే వాటిని అమ్మే వ్యక్తులు మాత్రం ఇవేమీ పట్టనట్టు వారికి ఇష్టం వచ్చినట్లుగా షాపులో నడిపిస్తూ క్రయవిక్రయాలు చేస్తున్నారు. అంతేకాకుండా వీరు అధికారులకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి అనధికారికంగా కరెంటు కనెక్షన్ ఇచ్చుకున్నట్లు గూడూరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

